## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్యం

# అందుబాటులో ఉండేలా చూస్తాం

- సింగభూపాలెం చెరువుకు కోట్ల రూపాయల డబ్బు ఖర్చు చేసినా ఫలితం శూన్యం
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్



**సుజాతనగర్, అక్టోబర్25(కెరటం ప్రతినిధి)**

సుజాతనగర్ మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చూస్తామని బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ హామీ ఇచ్చారు.బుధవారం మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రాఘవాపురం,మాల బంజర, గొల్లగూడెం తదితర గ్రామాలలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ మండలంలో సాయంత్రం నాలుగు దాటితే ప్రభుత్వ వైద్యం అందడం లేదని రాత్రి సమయాలలో అత్యవసరంగా వైద్యం అవసరం వస్తే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కావున నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే 24 గంటలు వైద్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని,అదే విధంగా సుమారు 24 కోట్ల రూపాయలతో నిర్మించిన సింగభూపాలెం చెరువు వలన రైతులకు పెద్దగా ఒనగూరింది ఏమీ లేదని కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసినా,అదనంగా ఒక ఎకరానికి కూడా నీరు అందడం లేదన్నారు.కోట్ల రూపాయల కాంట్రాక్టు పనులు దక్కించుకున్న వారు పనులను అసంపూర్తిగా వదిలేసారని ఆరోపించారు.సదరు సింగభూపాలెం చెరువు పనులపై బహిరంగ ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు బీఎస్పీ అధికారంలోకి వచ్చాక భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఎకరం సాగుభూమి ఇస్తామని,వరి పండించే పేద రైతులకు ఉచిత బోరు,3000 మద్దతు ధరను అందజేస్తామని ప్రతీ రైతుకు రెండు లక్షల రూపాయల వడ్డీ లేని వ్యవసాయ రుణాలు,ఐదు లక్షల వరకు స్వల్ప వడ్డీతో రుణాలు అందజేస్తామని,ధరణి పోర్టల్ ను రద్దుచేసి పోడు భూములకు పట్టాలిస్తామని,అసైన్డ్ భూములకు పట్టాలిస్తామని హామీ ఇచ్చారు.ప్రజలు మార్పును కోరుకుని తన ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండేటి ఆదినారాయణ,సిద్ధల నాగేష్, గుండేటి నాగరాజు, మురిపిటి సర్వయ్య, తాళ్లూరి వస్తాజ్,మొరిపెట్టి దుర్గారావు,తరగం రవీందర్, సిద్దల వంశీ తదితరులు పాల్గొన్నారు.








# ప్రజలకు వాస్తవాలను తెలియజేయండి

- భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్ ఐపీఎస్
- ఏఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ ఫోరం ఆఫ్ భద్రాద్రి
- జర్నలిస్టుల విన్నపాలపై సానుకూలంగా స్పందించిన ఏఎస్పీ
- హర్షం వ్యక్తం చేసిన జర్నలిస్టు ఫోరం ఆఫ్ భద్రాద్రి

**భద్రాచలం, అక్టోబర్25(కెరటం ప్రతినిధి)**

ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని ఫేక్ న్యూస్‌ల పట్ల పత్రికల్లో ప్రచురించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలను మేల్కొల్పే విధంగా వార్తల రాయాలని భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్ ఐపీఎస్ అన్నారు. జర్నలిస్ట్ ఫోరం ఆఫ్ భద్రాద్రి సభ్యులు బుధవారం భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్ (ఐపీఎస్)ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ గురించి వారితో చెప్పడం జరిగింది. నూతన కమిటీ ఎన్నిక పట్ల ఏఎస్పి హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏఎస్పీ పారితోష్ పంకజ్ ఐపీఎస్ మాట్లాడుతూ పోలీస్ ప్రెస్ రెండు విభాగాలు సమన్వయంతో పని చేయాలని, వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని, సమాజం జరిగే అన్యాయాలపై ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచాలని తెలిపారు. అనంతరం వెహికల్ పాసులు గురించి ఏఎస్పీతో మాట్లాడటం జరిగింది. దానికి ఆయన సానుకూలంగా స్పందించి అర్హులైన జర్నలిస్టుల వివరాలు అందజేయాలని, పాసులు ఇప్పిస్తామని చెప్పడం జరిగింది. వెంటనే స్పందించిన ఏఎస్పీకి జర్నలిస్ట్ ఫోరం భద్రాద్రి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ఫోరం ఆఫ్ భద్రాద్రి కమిటీ సభ్యులు అల్లాడి వెంకటేశ్వరరావు, బొడ్డు ఆనంద్, జోసెఫ్, రామాచారి, కే అనిల్ తదితరులు ఉన్నారు.

## ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్‌లో 'వాల్‌మార్ట్ వృద్ధి' విక్రయాలలో పెరుగుదల

**హైదరాబాద్, అక్టోబర్25(కెరటం ప్రతినిధి)**

వాల్‌మార్ట్ వృద్ధి సప్లయర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (వాల్‌మార్ట్ వృద్ధి) అనేది భారత్‌లోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్‌ఎంఈ) సాధికారత కల్పిస్తోంది. ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ ద్వారా వాల్‌మార్ట్ వృద్ధి అమ్మకందారులు 70 శాతం (వైవోవై) కంటే ఎక్కువ అమ్మకాలు జరిపారు. 2019లో ప్రారంభమైనప్పటి నుంచి వాల్‌మార్ట్ వృద్ధి దేశవ్యాప్తంగా 40,255 ఎంఎస్ ఎంఈలకు అధికారం కల్పించింది. డిజిటల్ యుగంలో అభివృద్ధి చెందడానికి అవసరమైన సాధనాలు, పరిజ్ఞానాన్ని అందిస్తోంది. వాల్‌మార్ట్ వృద్ధి స్థానిక ప్రోగ్రామ్ భాగస్వామి 'స్వస్తి' అట్టడుగు స్థాయిలో ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలో అంకితభావంతో పని చేస్తుంది. ఫ్లిప్‌కార్ట్ ప్లాట్‌ఫారమ్‌లో వాల్‌మార్ట్ వృద్ధి అమ్మకందారులు విక్రయించే ఉత్పత్తులు వైవిధ్యంగా ఉంటున్నాయి. అత్యధికంగా అమ్ముడైన వస్తువులలో దుస్తులు, గృహాలంకరణ, ఉపకరణాలు ఉన్నాయి.

ఈ సందర్భంగా వాల్‌మార్ట్ సోర్సింగ్ సప్లయర్ డెవలప్‌మెంట్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, జాసన్ ఫ్రెమ్‌స్టాడ్ మాట్లాడుతూ సమ్మిళిత ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలో వాల్‌మార్ట్ నిబద్ధతలో ఎంఎస్‌ఎంఈలు సాధికారత పొందడం ప్రధానాంశం అన్నారు. వాల్‌మార్ట్ వృద్ధి ద్వారా భారత్‌లోని మా భాగస్వాముల నుంచి అద్భుతమైన సంకల్పాన్ని చూశామన్నారు. వృద్ధి దిశగా వాళ్ల ప్రయాణానికి మద్దతు ఇస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. వాల్‌మార్ట్ వృద్ధి గైడెన్స్ తో అబ్బీ ఫ్యాషన్స్ 2022లో ఫ్లిప్‌కార్ట్‌లోకి వచ్చిందన్నారు. గతంలో రాజస్థాన్, ఢిల్లీలో స్థానికంగా ఉండేదన్నారు. ఈ బ్రాండ్ కొత్తగా ఆన్‌లైన్ రీచ్ ద్వారా భారతదేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించిం దన్నారు. ఫలితంగా మొత్తం అమ్మకాలలో 25 శాతం వృద్ధి నమోదైందన్నారు. వాల్‌మార్ట్ వృద్ధి ద్వారా ఫ్లిప్‌కార్ట్ మార్కెట్ ప్లేస్‌లోకి ప్రవేశించిన మరొక వ్యాపారం.. నేచరలీ పహాడీ అన్నారు. ఇది హిమాలయాల్లోని స్థిరమైన, పోషకమైన ఉత్పత్తులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ వ్యూహాత్మక చర్య ఫలితంగా 300 శాతం అమ్మకాలు పెరిగాయన్నారు. అభివృద్ధి చెందుతున్న భారతీయ మార్కెట్‌లో ఫ్లిప్‌కార్ట్‌తో వాల్‌మార్ట్ వృద్ధి అనుబంధంగా ఉన్న ఎంఎస్‌ఎంఈలను హ్యాండ్‌హోల్డింగ్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఇది ఈ కామర్స్ ద్వారా విస్తృత కస్టమర్ బేస్ ను చేరుకోవడానికి అవకాశం ఇస్తుందన్నారు. ఇది ఫ్లిప్‌కార్ట్ ప్లాట్‌ఫారమ్‌లో రిజిస్ట్రేషన్, ఆన్‌బోర్డింగ్, కస్టమర్లను, బ్రాండ్ ఆమోదం వంటి పనులలో విక్రేతలకు సహాయం చేస్తోందన్నారు.

ఈ సందర్భంగా ఫ్లిప్‌కార్ట్ మార్కెట్‌ప్లేస్ వైస్ ప్రెసిడెంట్, హెడ్ రాకేష్ కృష్ణన్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో అమ్మకందారులకు అవకాశాలను కల్పించడమే ఫ్లిప్‌కార్ట్ లక్ష్యమన్నారు.